E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 17-07-2025 (వారం) గురువారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



తెలంగాణకు అలర్ట్.. రెండురోజుల పాటు భారీ వర్షాలు » 4లో


కోహ్లీ టెస్టుల నుంచి రిటైర్మెంట్ వెనక్కి తీసుకో వాలి: » 6లో



చాట్‌జీపీటీ డౌన్.. చాట్‌బాట్‌లో ఎర్రర్ మెసేజ్‌లు » 4లో



'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా: త్రిప్తి డిమ్రి » 5లో



# రైతుల అభివృద్ధికి పెద్ద పీట

## కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

- యాక్సియం-4 మిషన్ విజయంపై శుభాకాంక్షలు.
- వ్యోమగామి శుక్లాకు అభినందనలు.
- రైతుల కోసం రూ. 24,000 కోట్లు కేటాయింపు.
- 100 జిల్లాల అభివృద్ధికి చర్యలు.
- ఎన్‌జీఈఎల్‌కు రూ. 20,000 కోట్ల పెట్టుబడికి ఆమోదం



**ప్రధానినరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం 4 మిషన్ విజయవంతం కావడం పట్ల కేబినెట్ హర్షం వ్యక్తం చేసింది.**


ఈ కబురు న్యూఢిల్లీ, జులై 16: ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందించింది.

తరువాయి 2లో

# జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

» రాష్ట్రంలో జెడ్పీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీల సంఖ్య వెల్లడి

» ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.. 2019 ఎన్నికలతో పోల్చితే తగ్గిన స్థానాలు




జెడ్పీపీలు : 31

జెడ్పీటీసీ స్థానాలు : 566

ఎంపీపీలు : 566

ఎంపీటీసీ స్థానాలు : 5,773

గ్రామపంచాయతీలు : 12,778

వార్డుల సంఖ్య : 1,12,694

ఈకబురు, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో రాష్ట్రంలో జెడ్పీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. రాష్ట్రంలో జిల్లా ప్రజా పరిషత్‌లు 31, జెడ్పీటీసీ స్థానాలు 566, మండల ప్రజా పరిషత్‌లు 566, ఎంపీటీసీ స్థానాలు 5,773, గ్రామపంచాయతీలు 12,778, వార్డులు 1,12,694 ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2019లో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ప్పుడు 32 జెడ్పీపీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570 చొప్పున, ఎంపీటీసీలు 5,817, గ్రామ పంచాయతీలు 12,848 ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఇప్పుడు 1 జెడ్పీపీ, నాలుగు జెడ్పీటీసీ, నాలుగు ఎంపీపీలు, 44 ఎంపీటీసీ స్థానాలు, 70 గ్రామపంచాయతీలు తగ్గాయి. మేడ్చల్-మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో ఈ గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది. దీనివల్లే ఒక జెడ్పీపీ, 4 జెడ్పీటీసీల సంఖ్య తగ్గింది.

తరువాయి 2లో



# భద్రత సవాళ్లకు దీటుగా ఎస్‌సీవో

- కట్టుదిట్టమైన రక్షణ సమకూర్చుకుందాం: జిన్‌పింగ్

**ఈ-కబురు, తియాంజిన్ (చైనా): భద్రతపరంగా ఎదురవుతున్న సవాళ్లను, ముప్పును ఎదుర్కొనేలా 'షాంఘై సహకార సంస్థ' (ఎస్‌సీవో)లోని దేశాలు తగిన వ్యవస్థను మెరుగుపరచుకుని, తిరుగులేని రక్షణ కవచాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ అభిప్రాయపడ్డారు. కూటమి ఏర్పడిన 24 ఏళ్లకాలంలో షాంఘై స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ వస్తోందని, ఎంతో పరిపక్వతతో వ్యవహరిస్తోందని చెప్పారు. మంగళవారం చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో ఆయన ప్రసంగించారు.**

తరువాయి 2లో

నాకేం జరిగినా ఆయనదే బాధ్యత : పాక్ మాజీ ప్రధాని సంచలన వ్యాఖ్యలు » 4లో



టెలిమెట్రీ ఏర్పాటుకు ఏపీ అంగీకారం : ఉత్తమ్ » 2లో



## బెంగాలీలపై దాడులు ఆపాలి.. మమతా బెనర్జీ వార్నింగ్

తరువాయి 3లో



# కృష్ణా–గోదావరి జల వివాదాలు: కమిటీ ఏర్పాటు, టెలీమెట్రీ నిర్ణయం



- పార్లమెంటులో చేసిన చట్టాలకే నిబద్ధత లేదు
- 'బనకచర్ల'ను ఏపీ ప్రస్తావించలేదు.. మేం ఆపమనలేదు
- ఢిల్లీలో జలశక్తి మంత్రి వద్ద భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి
- కేంద్రం ఏర్పాటు చేసే కమిటీపై నమ్మకంతో ముందుకు వెళ్తాం

ఈకబురు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్ల అంశమే ప్రస్తావనకు రాలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'బనకచర్ల ప్రాజెక్టును కడతామని ఏపీ వాళ్లు ప్రస్తావిస్తే కదా.. మేము ఆపమంటూ అభ్యంతరం తెలిపేది..' అని సీఎం అన్నారు. అయినా బనకచర్లపై ఇప్పటికే తెలంగాణ అభ్యంతరాలు తెలియజేసిందని, ఆ ప్రాజెక్టుపై పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా అభ్యంతరాలు తెలిపాయని చెప్పారు.ఇది కేవలం అనధికార (ఇన్‌ఫార్మల్) భేటీ మాత్రమే అన్న రేవంత్‌రెడ్డి.. ఇద్దరు సీఎంలతో ఈ భేటీని నిర్వహించేలా చేయడం, ఇరు రాష్ట్రాలకు సంబంధించిన జల వివాదాల పరిష్కారానికి కమిటీ వేసేలా చేయడం.. తెలంగాణ సాధించిన విజయంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రుల సమావేశం పూర్తిగా ఇన్‌ఫార్మల్‌గానే సాగిందని, కేంద్రం ఎటువంటి ఎజెండా పెట్టుకోకుండా, కేవలం ఒక వేదికను ఏర్పాటు చేసి మధ్యవర్తిలా మాత్రమే వ్యవహరించిందని తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంలు, నీటిపారుదల శాఖల మంత్రులు, అధికారుల సమావేశం అనంతరం..రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

తరువాయి 2లో

# గోపనపల్లిలో హైడ్రామా ..

» భాగ్యనగర్ టీఎన్జీవో భూముల్లో ప్రైవేటు వ్యక్తుల ఫెన్సింగ్

» ఉద్యోగుల ఇళ్ల స్థలాలను కొల్లగొట్టే ప్రయత్నం : టీఎన్జీవో నాయకులు



భాగ్యనగర్ టీఎన్జీవో భూముల్లో వేసిన ఫెన్సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్

ఈకబురు, శేరిలింగంపల్లి : హైటెక్ మండలం శేరిలింగంపల్లి పరిధిలోని గోపనపల్లిలో హైడ్రామా చోటుచేసుకుంది. గోపనపల్లిలోని భాగ్యనగర్ టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ భూముల్లో ప్రైవేటు వ్యక్తులు రాత్రికి రాత్రే కోర్టు ఆర్డర్ పేరుతో ఫెన్సింగ్ వేయడం వివాదానికి కారణమైంది. వినాయక నగర్ హౌసింగ్ సొసైటీ పేరు మీద సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందంటూ దాదాపు 40 ఎకరాల విస్తీర్ణంలో ఫెన్సింగ్ వేసి భూమి చదును పనులు చేపట్టడం వివాదాస్పదంగా మారింది. 17 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిలో అకస్మాత్తుగా ప్రైవేటు వ్యక్తులకు ఏ విధంగా హక్కులు వచ్చాయంటూ టిఎన్జీవో సభ్యులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తంగా మారింది. బుధవారం గోపనపల్లిలోని భాగ్యనగర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యాలయంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

తరువాయి 3లో

మేడిగడ్డ ఆనకట్టపైనే చర్చ పెడదాం.. రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్



తరువాయి 3లో

సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు



తరువాయి 3లో

మొదటి పేజీ తరువాయి

## భూమిపై దిగిన శుభాంశు శుక్లా.. యాక్సియం4 మిషన్ విజయవంతం




ఈకబురు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్ల అంశమే ప్రస్తావనకు రాలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'బనకచర్ల ప్రాజెక్టును కడతామని ఏపీ వాళ్లు ప్రస్తావిస్తే కదా.. మేము ఆపమంటూ అభ్యంతరం తెలిపేది..' అని సీఎం అన్నారు. అయినా బనకచర్లపై ఇప్పటికే తెలంగాణ అభ్యంతరాలు తెలియజేసిందని, ఆ ప్రాజెక్టుపై పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా అభ్యంతరాలు తెలిపాయని చెప్పారు.ఇది కేవలం అనధికార (ఇన్‌ఫార్మల్) భేటీ మాత్రమే అన్న రేవంత్‌రెడ్డి.. ఇద్దరు సీఎంలతో ఈ భేటీని నిర్వహించేలా చేయడం, ఇరు రాష్ట్రాలకు సంబంధించిన జల వివాదాల పరిష్కారానికి కమిటీ వేసేలా చేయడం.. తెలంగాణ సాధించిన విజయంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రుల సమావేశం పూర్తిగా ఇన్‌ఫార్మల్‌గానే సాగిందని, కేంద్రం ఎటువంటి ఎజెండా పెట్టుకోకుండా, కేవలం ఒక వేదికను ఏర్పాటు చేసి మధ్యవర్తిలా మాత్రమే వ్యవహరించిందని తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంలు, నీటిపారుదల శాఖల మంత్రులు, అధికారుల సమావేశం అనంతరం.. రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

**అపెక్స్ కౌన్సిల్ సమావేశం కాదు**

'జరిగింది అపెక్స్ కౌన్సిల్ సమావేశం కాదు. కేవలం ముఖ్యమంత్రుల స్థాయిలో జరిగిన ఒక అనధికార సమావేశం. కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న కమిటీ అన్ని అంశాలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుంది. పార్లమెంటులో చేసిన రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాల అమలు నిబద్ధతకే దిక్కు లేదు. ఏ విషయంలోనైనా నమ్మకంతో ముందుకు పోవాలి తప్ప, అనుమానించుకుంటూ పోతే ఏ సమస్యలూ పరిష్కారం కావు..' అని ముఖ్యమంత్రి (విలేకరుల ప్రశ్నకు జవాబు) అన్నారు.

**యుద్ధ ప్రాతిపదికన టెలీమెట్రీ**

'కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాలకూ అనుమానాలున్నాయి. అందుకే టెలీమెట్రీ పరికరాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఎవరెన్ని నీళ్లు వాడుతున్నారోనన్న రాష్ట్రాల సందేహాలకు ఇది శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. కాబట్టి అవసరమైతే తెలంగాణ నిధులతోనే యుద్ధ ప్రాతిపదికన అన్ని పాయింట్లలో టెలీమెట్రీ ఏర్పాటు చేస్తాం. గోదావరి బోర్డు హైదరాబాద్‌లో, కృష్ణా బోర్డు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. శ్రీశైలం డ్యాం మరమ్మతులు తక్షణమే చేపట్టేందుకు ఏపీ అంగీకరించింది. ఈ నాలుగు అంశాలపైనే ఈసారి చర్చ సాగింది. టెలీమెట్రీ ఏర్పాటుతో పాటు శ్రీశైలం డ్యాం మరమ్మతులకు ఏపీని ఒప్పించడం కూడా రాష్ట్రం సాధించిన విజయమే. ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలకు తావు లేదు. కమిటీ ఏర్పాటు అయిన 30 రోజుల్లోగా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం..' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

**కేసీఆర్ రాష్ట్ర హక్కులు ఏపీకి ధారాదత్తం చేశారు**

'గత సీఎం కేసీఆర్ తెలంగాణ హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయలేకపోయారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం సాధించారు? కనీసం బోర్డుల కార్యాలయాలు ఎక్కడ ఉండాలో కూడా నిర్ణయించలేకపోయారు. కానీ మేము సమస్యలను పరిష్కరించుకునే దిశగా అడుగులు వేస్తున్నాం. మా హయాంలో పలు అంశాలు చర్చల స్థాయికి రావడం, నాలుగు అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు రావడం తెలంగాణ సాధించిన విజయం. కానీ కొందరు అధికారం కోల్పోయిన బాధతో ఈ చర్చలు సఫలమవ్వకూడదని చూస్తున్నారు..' అని సీఎం విమర్శించారు. ఈ సమావేశంలో కేంద్రం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరించిందని, జలశక్తి మంత్రి ఈ విషయంలో ఎవరి పక్షాన నిలబడకుండా ఒక న్యాయమూర్తిలా వ్యవహరించారని కితాబు ఇచ్చారు.


**సమావేశం ఫలప్రదం: ఏపీ మంత్రి నిమ్మల**

కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం ఫలప్రదమైనట్లు ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాకు చెప్పారు. భేటీ స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని అన్నారు. కేంద్రం ఏర్పాటు చేసే కమిటీ సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో పనిచేస్తుందని తెలిపారు.



మొదటి పేజీ తరువాయి

## జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం




**జెడ్పీపీలు : 31**
**జెడ్పీటీసీ స్థానాలు : 566**
**ఎంపీపీలు : 566**
**ఎంపీటీసీ స్థానాలు : 5,773**
**గ్రామపంచాయతీలు : 12,778**
**వార్డుల సంఖ్య : 1,12,694**

ఈకబురు, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో రాష్ట్రంలో జెడ్పీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. రాష్ట్రంలో జిల్లా ప్రజా పరిషత్‌లు 31, జెడ్పీటీసీ స్థానాలు 566, మండల ప్రజా పరిషత్‌లు 566, ఎంపీటీసీ స్థానాలు 5,773, గ్రామపంచాయతీలు 12,778, వార్డులు 1,12,694 ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2019లో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే.

ప్పుడు 32 జెడ్పీపీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570 చొప్పున, ఎంపీటీసీలు 5,817, గ్రామ పంచాయతీలు 12,848 ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఇప్పుడు 1 జెడ్పీపీ, నాలుగు జెడ్పీటీసీ, నాలుగు ఎంపీపీలు, 44 ఎంపీటీసీ స్థానాలు, 70 గ్రామపంచాయతీలు తగ్గాయి. మేడ్చల్-మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో ఈ గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది. దీనివల్లే ఒక జెడ్పీపీ, 4 జెడ్పీటీసీల సంఖ్య తగ్గింది.

మరికొన్ని జిల్లాల్లోనూ పంచాయతీలు సమీప మున్సిపాలిటీల్లో విలీనం కావడం, ఇతర కారణాలతో గ్రామ పంచాయతీల సంఖ్య తగ్గింది. సంఖ్యాపరంగా చూస్తే... నల్లగొండ జిల్లా 33 జెడ్పీటీసీలు, 33 ఎంపీపీలు, 353 ఎంపీటీసీ స్థానాలతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఇక ములుగు జిల్లా 10 జెడ్పీటీసీలు, 10 ఎంపీపీలు, 83 ఎంపీటీసీ స్థానాలతో అత్యల్ప స్థానాలున్న జిల్లాగా నిలిచింది.

**టాప్–5, లాస్ట్–5 జిల్లాల్లోని స్థానాలు ఇలా..**

**టాప్–5 జిల్లాలు...**
నల్లగొండ: 1 జడ్పీ, 33 జడ్పీటీసీలు, 33 ఎంపీపీలు, 353 ఎంపీటీసీ స్థానాలు
నిజామాబాద్: 1 జడ్పీ, 31 జడ్పీటీసీలు, 31 ఎంపీపీలు, 307 ఎంపీటీసీ స్థానాలు
ఖమ్మం: 1 జడ్పీ, 20 జడ్పీటీసీలు, 20 ఎంపీపీలు, 283 ఎంపీటీసీ స్థానాలు
సంగారెడ్డి: 1 జడ్పీ, 26 జడ్పీటీసీలు, 26 ఎంపీపీలు, 271 ఎంపీటీసీ స్థానాలు
సూర్యాపేట: 1 జడ్పీ, 23 జడ్పీటీసీలు, 23 ఎంపీపీలు, 235 ఎంపీటీసీ స్థానాలు

**లాస్ట్–5 జిల్లాలు...**
ములుగు: 1 జడ్పీ, 10 జడ్పీటీసీలు, 10 ఎంపీపీలు, 83 ఎంపీటీసీ స్థానాలు
వరంగల్: 1 జడ్పీ, 11 జడ్పీటీసీలు, 11 ఎంపీపీలు, 130 ఎంపీటీసీ స్థానాలు
రాజన్న సిరిసిల్ల: 1 జడ్పీ, 12 జడ్పీటీసీలు, 12 ఎంపీపీలు, 123 ఎంపీటీసీ స్థానాలు
వనపర్తి: 1 జడ్పీ, 15 జడ్పీటీసీలు, 15 ఎంపీపీలు, 133 ఎంపీటీసీ స్థానాలు
మంచిర్యాల: 1 జడ్పీ, 16 జడ్పీటీసీలు, 16 ఎంపీపీలు, 129 ఎంపీటీసీ స్థానాలు

మొదటి పేజీ తరువాయి

## టెలిమెట్రీ ఏర్పాటుకు ఏపీ అంగీకారం : ఉత్తమ్



ఈ కబురు: తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలపై చర్చించేందుకు నేడు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం ముగిసింది. సమావేశం అనంతరం తెలంగాణ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఇరు రాష్ట్రాల మధ్య ఎప్పటి నుంచో పరిష్కారం కాకుండా ఉన్న పలు కీలక వివాదాలు ఓ కొలిక్కి వచ్చాయని పేర్కొన్నారు. కృష్ణా జలాల వాడకంపై టెలిమెట్రీ ఏర్పాటుకు ఏపీ అంగీకారం తెలిపిందని అన్నారు. అలాగే కృష్ణా వాటర్ బోర్డును ఏపీలో ఏర్పాటు చేయాలని, గోదావరి వాటర్ బోర్డును తెలంగాణలో ఏర్పాటు చేయాలని రెండు రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి వచ్చినట్టు వెల్లడించారు.

ఇరు రాష్ట్రాల నిర్వహణలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ చేసిన సూచనల మేరకు వెంటనే చర్యలు చేపడతామని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణాలు వంటి తదితర అంశాలను చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేసుకునేందుకు ఒప్పందం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ మీడియాకు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

## రైతుల అభివృద్ధికి పెద్ద పీఠ



అంతరిక్ష విజయానికి కేబినెట్ శుభాకాంక్షలు - యాక్సియం4 మిషన్ విజయంపై హర్షం వ్యక్తం చేసిన కేంద్రం, వ్యోమగామి శుక్లాను అభినందించింది.రైతుల కోసం భారీ నిధులు - ప్రైమ్ మినిస్టర్ దన్ ధ్యాన్ క్రిషి యోజనకు రూ. 24,000 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం.100 జిల్లాల ప్రగతికి కార్యాచరణ - వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా 100 ముఖ్య జిల్లాల అభివృద్ధికి చర్యలు తీసుకోనుంది కేంద్రం.ఎన్టీపీసీకు బలమైన ప్రోత్సాహం - పునరుత్పాదక శక్తి రంగంలో ఎన్టీపీసీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం.ఎన్‌జీఈఎల్ గ్రీన్ ప్రాజెక్టులకు భారీ పెట్టుబడి - ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్‌జీఈఎల్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి ఆమోదం.ప్రధానినరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం 4 మిషన్ విజయవంతం కావడం పట్ల కేబినెట్ హర్షం వ్యక్తం చేసింది.

ఈ కబురు ,న్యూఢిల్లీ: ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందించింది.దేశంలో రైతుల అభ్యున్నతి కోసం కేంద్రం ప్రాధాన్యత ఇస్తునట్లు తెలిపింది. అందులో భాగంగా ప్రైమ్ మినిస్టర్ దన్ ధ్యాన్ క్రిష్ యోజన కోసం ఏడాదికి రూ. 24 వేల కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఈ పథకం కింద 100 జిల్లాల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నారు. పునరుత్పాదక శక్తిలో పెట్టుబడి పెట్టడం తోపాటు జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంస్థను బలోపేతం చేయాలని కూడా నిర్ణయించింది. అలాగే ఎన్టీపీసీ అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపింది. ఎన్టీపీసీ ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్‌జీఈఎల్‌లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఇక ఎన్‌జీఈఎల్‌లో రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

## భద్రత సవాళ్లకు దీటుగా ఎస్‌సీవో

ఈకబురు, తియాంజిన్ (చైనా): భద్రతపరంగా ఎదురవుతున్న సవాళ్లను, ముప్పును ఎదుర్కొనేలా 'షాంఘై సహకార సంస్థ' (ఎస్‌సీవో)లోని దేశాలు తగిన వ్యవస్థను మెరుగుపరచుకుని, తిరుగులేని రక్షణ కవచాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ అభిప్రాయపడ్డారు. కూటమి ఏర్పడిన 24 ఏళ్లకాలంలో షాంఘై స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ వస్తోందని, ఎంతో పరిపక్వతతో వ్యవహరిస్తోందని చెప్పారు. మంగళవారం చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సీవో సభ్య దేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో ఆయన ప్రసంగించారు. దానికంటే ముందు భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ సహా 10 సభ్యదేశాల మంత్రులతో జిన్‌సింగ్ భేటీ అయ్యారు. ప్రపంచంలో నెలకొన్న కల్లోల పరిస్థితులు, మారుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఎస్‌సీవో విశ్వాసంతో, సమర్థతతో పనిచేసి.. స్థిరత్వాన్ని, సానుకూల శక్తిని ప్రపంచంలో నింపేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సభ్య దేశాలు సుసంపన్నమయ్యేలా, ఉమ్మడి భవితవ్యానికి కలిసికట్టుగా పని చేసేలా చూడాలని చెప్పారు. సంప్రదింపులు, కలిసి పంచుకోవడం ద్వారా ఆర్థిక ప్రపంచీకరణ ప్రయోజనాలు అందరికీ లభిస్తాయన్నారు.

ద్వైపాక్షిక సంబంధాలపై జైశంకర్ చర్చ

2020 గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారిగా చైనాలో పర్యటించిన జైశంకర్ మంగళవారం జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పుడు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి చర్చించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే



విషయంలో ఏమాత్రం రాజీపడకూడదని గట్టిగా చెప్పారు. జమ్మూకశ్మీర్‌ను పర్యాటకంగా దెబ్బతీసి, మతపరమైన విభజన తెచ్చేందుకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడిచేశారని.. పాక్, చైనా మంత్రుల సమక్షంలోనే తెలిపారు. సభ్యదేశాల ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని అందరూ గౌరవించాల్సిందేనన్నారు.

## తెలంగాణకు అలర్ట్.. రెండురోజుల పాటు భారీ వర్షాలు



ఈ కబురు: తెలంగాణకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. వర్షాలు లేక రైతాంగం ఇప్పటికే తీవ్ర అవస్థలు పడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఎండలు, ఉక్కపోతతో సామాన్య ప్రజానీకం సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో..

రేపు (గురువారం) నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. అలాగే.. ఎల్లుండి మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్ష పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు ఉండే అవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు జిల్లాల్లో పడొచ్చని హెచ్చరించింది.రాజధాని హైదరాబాద్ నగరంలో ఈరోజు సాయంత్రం లేదంటే రాత్రి తేలికపాటి వర్షం పడొచ్చని అంచనా వేస్తోంది. ఇదిలా ఉంటే..రాష్ట్రంలోని 340 మండలాల్లో ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైంది.

హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెయిన్ అలర్ట్ జిల్లాలు
ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి
భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, నిర్మల్
నిజామాబాద్, జగిత్యాల, కొత్తగూడెం
నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ
రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్
మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్
ఈదురుగాలులు: గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

### హెచ్చరికలు:

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
ప్రజలు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో సురక్షితంగా ఉండాలని సూచనచెట్లు విరిగి పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు

# గోపనపల్లిలో హైడ్రామా ..


సర్వసభ్య సమావేశానికి హాజరైన భాగ్యనగర్ టీఎన్జీవో సభ్యులు


సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్

» భాగ్యనగర్ టీఎన్జీవో భూముల్లో ప్రైవేటు వ్యక్తుల ఫెన్సింగ్
» ఉద్యోగుల ఇళ్ల స్థలాలను కొల్లగొట్టే ప్రయత్నం : టీఎన్జీవో నాయకులు

ఈకబురు, శేరిలింగంపల్లి : హైటెక్ మండలం శేరిలింగంపల్లి పరిధిలోని గోపనపల్లిలో హైడ్రామా చోటుచేసుకుంది. గోపనపల్లిలోని భాగ్యనగర్ టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ భూముల్లో ప్రైవేటు వ్యక్తులు రాత్రికి రాత్రే కోర్టు ఆర్డర్ పేరుతో ఫెన్సింగ్ వేయడం వివాదానికి కారణమైంది. వినాయక నగర్ హౌసింగ్ సొసైటీ పేరు మీద సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందంటూ దాదాపు 40 ఎకరాల విస్తీర్ణంలో ఫెన్సింగ్ వేసి భూమి చదును పనులు చేపట్టడం వివాదాస్పదంగా మారింది. 17 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిలో అకస్మాత్తుగా ప్రైవేటు వ్యక్తులకు ఏ విధంగా హక్కులు వచ్చాయంటూ టిఎన్జీవో సభ్యులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తంగా మారింది. బుధవారం గోపనపల్లిలోని భాగ్యనగర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యాలయంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర జేఏసీ నాయకులు హాజరై ఉద్యోగుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస రావులు హాజరై ఉద్యోగుల పక్షాన పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర హయాంలో 2008లో


భాగ్యనగర్ టీఎన్జీవో భూముల్లో వేసిన ఫెన్సింగ్

నాటి ప్రభుత్వం టీఎన్జీవో, ఏపీఎన్జీవో, సెక్రటేరియట్, హైకోర్టు ఉద్యోగుల కోసం 428 ఎకరాల భూమిని గోపనపల్లిలో ఇళ్ల స్థలాల కోసం కేటాయించిందన్నారు. గోపనపల్లి సర్వేనెంబర్ 36,37లలో నాటి ఏపీఎన్జీవోల కోసం 189.11 ఎకరాల భూమిని కేటాయించగా, సర్వేనెంబర్ 36లోని 142.15 ఎకరాల భూమిలో జిహెచ్ఎంసికి 18 కోట్ల రూపాయలు చెల్లించి 2010లో అప్రూవల్ లేఅవుట్ చేసినట్లు తెలిపారు. అందులో ప్లాట్లను చేసి 2800 మంది ఉద్యోగులకు కేటాయించినట్లు పేర్కొన్నారు. జిహెచ్ఎంసికి 40 శాతం మార్టిగేజ్ చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సైతం చేసినట్లు తెలిపారు. కాగా 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత 1088 జీవో ఇచ్చి సదరు భూమిని ప్రభుత్వం రెస్యూమ్ చేసిందన్నారు. దీంతో 2019లో ఉద్యోగుల విభజన అనంతరం భాగ్యనగర్ టీఎన్జీవో సొసైటీగా ఏర్పడినట్లు తెలిపారు. ప్రస్తుతం భాగ్యనగర్ సొసైటీలో 4,000 మంది టీఎన్జీవోలు సభ్యులుగా ఉన్నారని అన్నారు. కాగా కొంతకాలంగా వినాయక నగర్ సొసైటీ పేరుతో తమకు కేటాయించిన భూమిని ఆక్రమించేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని వాపోయారు. 2015లో నర్సింగరావు అనే వ్యక్తికి అనుకూలంగా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చిందంటూ తమ ఇళ్ల స్థలాలను పొజిషన్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. 2022లో రికార్డు వెరిఫికేషన్ చేసి నర్సింగరావు అనే వ్యక్తికి సర్వేనెంబర్ 36లో ఎటువంటి భూమి లేదని కలెక్టర్ సర్టిఫై చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి వినాయక నగర్ కు భూమి అప్ప చెప్పారంటూ రెండు మూడు రోజులుగా తమ భూమిలో ఫెన్సింగ్ వేసి జెసిబి లతో పనులు చేస్తూ ఆక్రమిస్తున్నారని వాపోయారు. భూమి సర్వే విషయమై తమకు ఎటువంటి నోటీసులు అందించలేదని అన్నారు. దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్న టీఎన్జీవో ఉద్యోగుల భూమిని ఆక్రమించడం అన్యాయమని, ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం తమ పోరాటాన్ని ఎంతవరకైనా తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ టిఎన్జీవో రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మేడిగడ్డ ఆనకట్టపైనే చర్చ పెడదాం.. రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్

ఈ కబురు: హైదరాబాద్: ప్రాజెక్టులపై కూలిందంటున్న మేడిగడ్డ ఆనకట్టపైనే చర్చ పెడదామని.. సీఎం రేవంత్‌రెడ్డి ఈ సవాల్‌ను స్వీకరించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సీఎం సవాల్‌కు ప్రతిసవాల్‌గా చర్చకు వెళితే పారిపోయారని, మళ్లీ చర్చకు పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన దళితబంధు సాధన సమితి సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. దమ్ముంటే మేడిగడ్డ ఆనకట్టమీద చర్చకు తాము విసిరిన సవాల్‌ను స్వీకరించాలన్నారు.
‘‘సీఎం తన స్థాయిని మరిచి పదే పదే దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే బెదిరింపులకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం. 420 హామీలు ఇచ్చి తెలంగాణలోని సబ్బండ వర్గాలను నిట్టనిలువునా మోసం చేస్తోంది. గత ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రతి ఒక్క దళిత బిడ్డకు ‘దళిత బంధు’ ఇవ్వాలి. ఫ్రీజింగ్ వెంటనే తొలగించి, కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ.12లక్షల దళితబంధు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టికి లేఖ రాస్తా’’అని కేటీఆర్ అన్నారు.

## సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు



ఈ కబుర,హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని ఆయన చెప్పారు. ‘‘రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారు? రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలి’’ అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## బెంగాలీలపై దాడులు ఆపాలి.. మమతా బెనర్జీ వార్నింగ్



ఈ కబురు: దేశ వ్యాప్తంగా బెంగాలీ మాట్లాడే వారిని చిత్ర హింసలు పెడుతున్నారని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాల్ వలస కార్మికులను లక్ష్యం చేసుకుంటున్నారని విమర్శించారు. ఇది ఇలాగే కొనసాగితే దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతాయని హెచ్చరించారు. కోల్‌కతాలో బుధవారం నిర్వహించిన మార్చ్‌లో మమతా బెనర్జీ మాట్లాడారు. బెంగాలీ వలసదారులను లక్ష్యంగా చేసుకోవడం వెంటనే ఆపాలని, లేదంటే తీవ్ర పరిణామాలుంటాయని వార్నింగ్ ఇచ్చారు.
బెంగాలీ మాట్లాడే ప్రజలను వేధించడానికి, చిన్న అనుమానం వచ్చినా వారిని నిర్బంధించడానికి కేంద్ర ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందని ఆరోపించారు. ఈ క్రమంలో 1000 మందిని ఇప్పటికే నిర్బంధంలో ఉంచారని తెలిపారు. బెంగాలీ మాట్లాడే వారిని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? పశ్చిమ బెంగాల్ భారత్ లో లేదా? ఆ రాష్ట్రం ఇండియాలో భాగం కాదా? బెంగాలీలపై ద్వేషం ఎందుకు? అని ప్రశ్నించారు. దాదాపు 22 లక్షల మంది బెంగాల్ వలస కార్మికులు దేశంలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్నారని, వారికి ఎటువంటి అవమానం జరిగినా సహించబోనని తేల్చి చెప్పారు.

## నాకేం జరిగినా ఆయనదే బాధ్యత : పాక్ మాజీ ప్రధాని సంచలన వ్యాఖ్యలు

**ఈ కబురు: పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైల్లో తనకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌దేనని తెలిపారు. ఈ విషయాన్ని తన పార్టీ సభ్యులకు కూడా స్పష్టం చేసినట్టు చెప్పారు. 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్ ఇప్పటికే అనేక కేసులను ఎదుర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో తనపై జరుగుతున్న వేధింపులు మరింత తీవ్రతరమయ్యాయని అన్నారు. ఇమ్రాన్‌కు మద్దతుగా పీటీఐ (పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్) కార్యకర్తలు దేశవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతుండగా, ఆయన ఈ ప్రకటన చేశారు.“నా భార్య బుష్రా బీబీ కూడా జైలులో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. టీవీ వంటి ప్రాథమిక సౌకర్యాలను కూడా ఆమె వద్ద నుంచి తొలగించారు. మేము ఇద్దరం మనుషులుగా ఉండదగిన ప్రాథమిక హక్కుల నుంచే వంచించబడ్డాం. అసలు ఉగ్రవాదులు, నేరస్తులకూ మించిన వేధింపుల్ని మేము ఎదుర్కొంటున్నాం” అని ఆరోపించారు. ఇవి అన్నీ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ఆదేశాల మేరకు జరుగుతున్నాయని తనకు స్పష్టంగా తెలుసన్నారు. జైల్లో తనకు ఏదైనా అపాయం జరిగినా, ప్రజలు, పార్టీ నేతలు అతనినే బాధ్యుడిగా చూడాలని సూచించారు.“గత సంఘటనల్ని పరిగణనలోకి తీసుకుంటే, నా భార్య పట్ల అసీం మునీర్‌కు వ్యక్తిగత ద్వేషమే కారణమై ఇలా జరుగుతోంది. ఆమెను ఉద్దేశించుకొని నాపై ఒత్తిడి తేవాలన్నది లక్ష్యం. జైలులో జీవితాంతం గడిపేందుకు నేను సిద్ధమే. కానీ దమనకాండ ముందు తలవంచే ప్రసక్తే లేదు. ఇప్పుడు చర్చల కాలం ముగిసింది. ప్రజలందరూ నిరసనల కోసం సిద్ధంగా ఉండాలి” అని ఖాన్ పిలుపునిచ్చారు.**



## డిమాండ్ కు తగ్గట్టు విద్యుత్ సప్లై : భట్టి విక్రమార్క

ఈ కబురు: భవిష్యత్ లో ఏర్పడే విద్యుత్ డిమాండ్ ను అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీడీసీఎల్ లో విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల



విద్యుత్ ను సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేశామన్నారు.
ఇది రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికం అని అన్నారు. గత ఏడాది 8 మార్చి 8న 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఏర్పడినప్పటికీ రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 2024 నుంచి 9.8 శాతం చొప్పున పెరుగుతోందని.. 2034 నాటికి ఇది 33,773 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర సంస్థలు విశ్లేషించినట్టు తెలిపారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, అంచనాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కొత్త సబ్ స్టేషన్లను నిర్మించాలని అధికారులను ఆదేశారు.కొత్త సబ్ స్టేషన్ నిర్మిస్తున్న ప్రాంతంలో భూమి కోల్పోయిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించే విషయంపై దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచన చేశారు.
ఇదిలా ఉండగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సిటీగా పేరొందిన హైదరాబాద్ మహానగరంలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ కేబుల్స్ నిర్మాణం కొరకు పూర్తిస్థాయిలో డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కొరత నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 12.5 మిలియన్ యూనిట్ల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 16 మిలియన్ యూనిట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెన్యూవబుల్ ఎనర్జీపై పూర్తిగా దృష్టి సారించాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి విజయానికి రేపటి పరిజ్ఞానం కావాలి



ఈ కబురు: దిల్లీ: యుద్ధతంత్రంలో కొత్త సాంకేతిక పరిజ్ఞాన ఆవశ్యకతను సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ అనిల్ చౌహాన్ నొక్కి చెప్పారు. ‘‘నేటి యుద్ధతంత్రం ఎంతగా పరిణతి చెందిందంటే నిన్నటి ఆయుధాలతో నేటి యుద్ధంలో విజయం సాధించడం అసాధ్యంగా మారింది. రేపటి సాంకేతికతతో పోరాడితేనే నేటి యుద్ధం గెలవగలం’’ అని ఆయన బుధవారం ఇక్కడి మానెక్‌షా సెంటర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. విదేశీ పరిజ్ఞానంపై ఆధారపడటం మన యుద్ధ సన్నద్ధతను దెబ్బతీస్తుందని, మన ఆయుధ ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిమితం చేస్తుందని, విడిభాగాల కొరతకు దారితీస్తుందని ఆయన అన్నారు. ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగిన యుద్ధాలు డ్రోన్‌ల ప్రాధాన్యతను తెలియజెప్పాయని అన్నారు. యుద్ధంలో వ్యూహాత్మక సమతుల్యత డ్రోన్ పరిజ్ఞానంపై పట్టు కలిగిన వారి వైపే మొగ్గు చూపుతుందని నిరూపితమైందని ఆయన అన్నారు. ప్రస్తుతం డ్రోన్లు ఒక సైనిక సాధనంగా మారాయని వివరించారు. మన అవసరాలకు, పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన మానవ రహిత వైమానిక వాహనాలు, కౌంటర్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్‌లు యుద్ధ తంత్రంలో కీలకంగా మారాయన్నారు. డ్రోన్‌ల ధర, ఆకారం చిన్నవే అయినా వాటి వల్ల కలిగే వ్యూహాత్మక ప్రయోజనాలు చాలా ఎక్కువని అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ నుంచి నేర్చుకున్న గుణపాఠాలను, సాధించిన విజయాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో మాట్లాడిన పలువురు వక్తలూ ఈ విషయాన్నే వక్కాణించారు. సమీకృత రక్షణ బలగాల ప్రధానాధికారి అశుతోష్ దీక్షిత్, బ్రిగేడియర్ (రిటైర్డ్) అన్షుమన్ నారంగ్ తదితరులు ఈ కార్యక్రమంలో తమ సందేశం వినిపించారు.

## హిమంత తనను తాను రాజుగా భావిస్తున్నారు: రాహుల్



**ఈ కబురు: గువాహటి: అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ తనను తాను రాజుగా భావిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కానీ అవినీతి కేసుల్లో ఆయన జైలుకెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కాకుండా.. ప్రజలే ఆయన్ను కారాగారానికి పంపిస్తారని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో కలిసి రాహుల్ బుధవారం అస్సాంలో పర్యటించారు. గువాహటికి దాదాపు 40 కిలోమీటర్ల దూరంలోని చయ్‌గావ్‌లో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం అస్సాం సీఎంగా ఉన్న హిమంత 2015లో కాంగ్రెస్ నుంచి భాజపాకు పారిపోయిన వ్యక్తేనంటూ ఖర్గే ఎద్దేవా చేశారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఖర్గే, రాహుల్‌ల తాజా పర్యటనతో కాంగ్రెస్ ప్రచార పర్వాన్ని ప్రారంభించినట్లయింది.**




## ఉపాధి కల్పించేలా రూ.200 కోట్లు పెట్టుబడి

సాఫ్ట్‌వేర్ సేవల దేశీ దిగ్గజం ఇన్ఫోసిస్ దేశీయంగా యువతకు చేయూతనివ్వనుంది. ఇందుకు సీఎస్ఆర్ విభాగం ఇన్ఫోసిస్ ఫౌండేషన్.. తాజాగా ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ లైవ్‌లీహుడ్ ప్రోగ్రామ్‌కు తెరతీసింది. తద్వారా 2030కల్లా 5 లక్షల మంది ఉద్యోగార్థులకు అర్థవంతమైన ఉపాధిని కల్పించేందుకు దారి చూపనుంది.

ఇందుకు తొలి దశలో రూ.200 కోట్లు వెచ్చించనుంది. గ్రాడ్యుయేట్లు, అండర్‌గ్రాడ్యుయేట్లకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించనుంది. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్(స్టెమ్), నాన్‌స్టెమ్ రంగాలలో యువతకు మద్దతివ్వనుంది. నైపుణ్య పెంపు కార్యక్రమాలపై దృష్టి పెట్టడం దేశీయంగా అతిపెద్ద అవకాశమని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రస్టీ సుమిత్ విర్మాణీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.




### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్‌హోల్డర్లకు బొనాంజా?

## 19న బోర్డు కీలక భేటీ

**ముంబయి:** ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బోర్డు జులై 19న భేటీ కాబోతోంది. ఈ సమావేశంలో బోనస్ షేర్ల జారీ, మధ్యంతర డివిడెండ్‌పై కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ఈ సమావేశంలో బోనస్ షేర్ల జారీకి బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుంచి బోనస్ షేర్ల జారీ ఇదే తొలిసారి అవుతుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ జూన్ త్రైమాసికానికి (క్యూ1) ఫలితాల ప్రకటనపై జులై 19న బోర్డు భేటీ కాబోతోందని జూన్ 23నే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెల్లడించింది. తాజాగా బీఎస్ఈకి సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఇదే భేటీలో బోనస్ షేర్ల జారీ, మధ్యంతర డివిడెండ్ పైనా చర్చించనున్నట్లు పేర్కొంది. బ్యాంక్ నుంచి ఈ ప్రకటన వెలువడడంతో బుధవారం బ్యాంక్ షేర్లు 1.33 శాతం పెరిగి రూ.2,021 వద్ద గరిష్ఠాన్ని తాకాయి. బోనస్ షేర్ల జారీ అనేది నియంత్రణ సంస్థలు, వాటాదార్ల ఆమోదానికి లోబడి ఉంటుందని బ్యాంక్ తెలిపింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరానికి గానూ చివరి త్రైమాసికంలో ఒక్కో షేరుపై రూ.22 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. బ్యాంక్ షేర్లు కూడా ఇటీవల కాలంలో దూసుకెళ్తున్నాయి. గత ఏడాదిలో షేరు విలువ 23.01 శాతం పెరగ్గా.. గత ఆరు నెలల్లో 21.46 శాతం మేర లాభపడింది. మూడు నెలల్లో 6.99 శాతం రిటర్నులు ఇవ్వగా.. గత నెలలో 4.07 శాతం మేర పెరిగింది. బ్యాంకు మెరుగ్గా రాణిస్తుండడంతో ఇన్వెస్టర్లకు తీపికబురు అందించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు 2011, 2019లో రెండుసార్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్ స్ప్లిట్‌ను ప్రకటించింది.




## మారుతీ సుజుకీ ఎర్టిగా, బాలెనో ధరల పెంపు

**దిల్లీ:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన ఎర్టిగా, బాలెనో కార్ల ధరలను పెంచింది. ఈ మోడళ్లలో స్టాండర్డ్‌గా ఆరు ఎయిర్ బ్యాగులు అందిస్తున్న కారణంగా వీటి ధరలను తక్షణమే పెంచుతున్నట్లు వెల్లడించింది. పెరిగిన ధరలు నేటి నుంచి (జులై 16) అమల్లోకి వచ్చాయి. సవరణ అనంతరం ఎర్టిగా ఎక్స్‌షోరూమ్ ధర 1.4 శాతం మేర పెరగ్గా.. బాలెనో ధర 0.5 శాతం పెరిగిందని కంపెనీ బుధవారం తన రగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

ఈ ఏడాది చివరికల్లా అన్ని పాసింజర్ వాహనాలకూ ఆరు ఎయిర్‌బ్యాగులను అమరుస్తామని మారుతీ సుజుకీ ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో బాలెనో, ఎర్టిగాకు ఆరు ఎయిర్‌బ్యాగులు అందించడంతో పాటు వాటి ధరలను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. మారుతీ సుజుకీ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ అయిన బాలెనో ధర రూ.6.7 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. హైఎండ్ వేరియంట్ ధర రూ..9.92 లక్షలుగా ఉంది. ఎర్టిగా ధర రూ.8.97 లక్షల నుంచి ప్రారంభమై రూ.13.25 లక్షల వరకు ఉంది.

## సిటీలో పెరిగిన నిరుద్యోగ రేటు

# జూన్‌లో 7.1 శాతం

- దేశవ్యాప్తంగా 5.6 శాతం
- పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో వెల్లడి

**జూన్‌లో నిరుద్యోగిత (నిరుద్యోగం రేటు) ఫ్లాట్‌గా నమోదైంది. ఈ ఏడాది మే నెలలో మాదిరే జూన్‌లోనూ 5.6 శాతం వద్దే (అన్ని వయసుల వారికి సంబంధించి) కొనసాగింది. ఏప్రిల్‌లో ఉన్న 5.1 శాతం కంటే కొంచెం ఎక్కువ. కానీ, పట్టణాల్లో నిరుద్యోగ రేటు వరుసగా మూడో నెలలోనూ పెరిగింది. జూన్‌లో 7.1 శాతంగా నమోదైంది. ఈ మేరకు పీరియాడిక్ లేబర్‌ఫోర్స్ సర్వే వివరాలను కేంద్ర గణాంకాలు, ప్రణాళికల అమలు శాఖ విడుదల చేసింది. పనిచేయగల అర్హతలు ఉండీ, పనిదొరక్క ఖాళీగా ఉన్న వారి గురించి ఈ గణాంకాలు తెలియజేస్తాయి.**



**దేశవ్యాప్తంగా మహిళలకు సంబంధించి నిరుద్యోగ రేటు జూన్‌లో 5.6 శాతానికి తగ్గింది. మేలో ఇది 5.8 శాతంగా ఉంది.**

**15–29 ఏళ్ల వయసు వారిలో నిరుద్యోగిత మే నెలలో 15 శాతంగా ఉంటే, జూన్‌లో 15.3 శాతానికి పెరిగింది.**

**కార్మిక శక్తి భాగస్వామ్య రేటు (15 ఏళ్లకు మించిన వారిలో) మే నెలలో ఉన్న 54.8 శాతం నుంచి జూన్‌లో 54.2 శాతానికి పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లో 56.1 శాతం, పట్టణ ప్రాంతాల్లో 50.4 శాతం చొప్పన జూన్‌లో నమోదైంది.**




పట్టణాల్లో అన్ని వయసుల వారికి సంబంధించిన నిరుద్యోగ రేటు 7.1 శాతానికి చేరింది. మేలో 6.9 శాతం, ఏప్రిల్‌లో 6.5 శాతం చొప్పున ఉండడం గమనార్హం.

పట్టణాల్లో 15.29 సంవత్సరాల వారిలో నిరుద్యోగ రేటు జూన్‌లో 18.8 శాతానికి పెరిగింది. మే నెలలో ఇది 17.9 శాతంగా ఉంటే, ఏప్రిల్‌లోనూ 17.2 శాతంగా ఉంది.

పురుష కార్మికుల భాగస్వామ్య రేటు గ్రామీణ ప్రాంతాల్లో 78.1 శాతం, పట్టణాల్లో 75 శాతం చొప్పున ఉంది. మే నెలతో పోల్చి చూస్తే స్వల్పంగా తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా కార్మికుల భాగస్వామ్య రేటు జూన్‌లో 35.2 శాతానికి తగ్గింది.

గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ, పురుషుల నిరుద్యోగ రేటు పెరగడానికి.. సొంత పనులపై ఆధారపడడం వల్లేనని ఈ సర్వే నివేదిక తెలిపింది.

### చాట్‌జీపీటీ డౌన్..

## చాట్‌బాట్‌లో ఎర్రర్ మెసేజ్‌లు



**కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవలకు అంతరాయం ఎదురైంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా అనేకమంది యూజర్లు ఈ సర్వీసులను పొందలేకపోతున్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదని పలువురు యూజర్లు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. చాట్ చేయడానికి యత్నిస్తుంటే 'అసాధారణ ఎర్రర్' మెసేజ్‌లు వస్తున్నాయని పేర్కొంటున్నారు.**

భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లకు ఈ సమస్య ఎదురైనట్లు తెలుస్తోంది. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలను పొందలేకపోతున్నారని డౌన్‌డిటెక్టర్ వెల్లడించింది. దీనిపై 'ఓపెన్‌ఏఐ' సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది. త్వరలోనే సమస్యను పరిష్కరించి సేవలను అందుబాటులోకి తెస్తామని తెలిపింది. చాట్‌జీపీటీ సేవలు డౌన్ అవడం ఈ నెలలో ఇది రెండోసారి కావడం గమనార్హం.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే చాట్‌జీపీటీని 2022లో అందుబాటులోకి తెచ్చారు. ఈ చాట్‌బాట్ సహాయంతో కేవలం సెకన్లలోనే ఎలాంటి క్లిష్ట ప్రశ్నకైనా సమాధానం లభిస్తోంది. దీంతో చాలామంది ఈ టూల్‌ను వాడేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అందుకు అనుగుణంగానే కంపెనీ కూడా ఈ చాట్‌బాట్‌లో ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు తీసుకొస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటోంది. అయితే, దీనిపై అతిగా ఆధారపడటం మంచిది కాదని స్వయంగా చాట్‌జీపీటీ సృష్టికర్త, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్టమన్ హెచ్చరించడం గమనార్హం.




## క్రెడిట్ కార్డే దిక్కు!

- రూ.50,000లోపు వేతన జీవుల ధోరణి
- 93 శాతం క్రెడిట్ కార్డులపై ఆధారపడిన వారే

**తక్కువ ఆదాయ వర్గాల వారికి క్రెడిట్ కార్డులు ఆధారంగా మారుతున్నాయి. రూ.50,000లోపు ఆదాయం ఉన్న వేతన జీవుల్లో 93 శాతం మంది అవసరాల కోసం క్రెడిట్ కార్డులపై ఆధారపడుతున్నట్టు థింక్ 360.ఏఐ సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. స్వయం ఉపాధిపై ఉన్న వారిలో 85 శాతం మంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఉద్యోగం, స్వయం ఉపాధిలో ఉన్న 20,000 మంది వ్యక్తుల ఏడాది కాల ఆర్థిక తీరును అధ్యయనం చేసి థింక్ 360 ఈ వివరాలను విడుదల చేసింది.**

బై నౌ పే లేటర్ (బీఎన్‌పీఎల్/ఇప్పుడు కొని తర్వాత చెల్లించే సదుపాయం) సేవలను సైతం వీరు వినియోగిస్తున్నారు. స్వయం ఉపాధిలోని వారిలో 18%, వేతన జీవుల్లో 15% మంది బీఎన్‌పీఎల్‌ను వినియోగిస్తున్నారు. ఒకప్పుడు ఆకాంక్షలుగానే ఉన్న క్రెడిట్ కార్డులు, బీఎన్‌పీఎల్ సేవలు నేడు నిపుణుల నుంచి తాత్కాలిక ఉద్యోగుల వరకు.. ప్రతి ఒక్కరికీ నిత్యావసరంగా మారాయని థింక్360 వ్యవస్థాపకుడు, సీఈవో అమిత్‌దాస్ తెలిపారు.

డిజిటల్ రుణాల్లో ఫిన్‌టెక్‌లు పోషిస్తున్న ముఖ్య పాత్రను కూడా ఈ సంస్థ తన నివేదికలో ప్రస్తావించింది.

క్రెడిట్ కార్డు యూజర్ల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ ఏడాది మార్చి నాటికి యాక్టివ్ కార్డులు 10 కోట్ల మార్క్‌ను దాటగా.. వచ్చే ఐదేళ్లలో (2029 మార్చి నాటికి) 20 కోట్లకు పెరుగుతాయని ఇటీవల పీడబ్ల్యూసీ అంచనా వేసింది. యూపీఐ దెబ్బకు డెబిట్ కార్డుల వినియోగం గణనీయంగా తగ్గిపోయింది. చెల్లింపులకు వచ్చే సరికి యూపీఐ తర్వాత క్రెడిట్ కార్డుల హవాయే నడుస్తోంది. బ్యాంకు ఖాతాలో బ్యాలన్స్ ఉంటేనే యూపీఐ. బ్యాలన్స్ లేకపోయినా క్రెడిట్ (అరువు)తో కొనుగోళ్లకు క్రెడిట్ కార్డులు వీలు కల్పిస్తాయి. అందుకే వీటి వినియోగం పట్ల ఆసక్తి పెరుగుతూ పోతోంది. కానీ, క్రెడిట్ కార్డ్‌లను ఇష్టారీతిన వాడేయడం సరికాదు. ఇది క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేస్తుంది. భవిష్యత్‌లో రుణాల అర్హతకు గీటురాయిగా మారుతుంది. రుణ ఊబిలోకి నెట్టేసే ప్రమాదం లేకపోలేదు.




# హోంబలేలో మూడు భారీ చిత్రాలు..

ప్రభాస్ హీరోగా హోంబలే ఫిల్మ్స్ మూడు భారీ ప్రాజెక్ట్‌లు చేయనున్నట్లు గతేడాది ప్రకటించిన విషయం తెలిసిందే. ఒకే బ్యానర్‌లో మూడు ప్రాజెక్ట్‌లు చేయడంపై ప్రభాస్ స్పందించారు. ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హోంబలే ఫిల్మ్స్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ బ్యానర్‌లో వర్క్ చేయడం ఎంతో ప్రత్యేకమన్నారు.

''విజయ్ కిరంగదూర్ వల్లే హోంబలే సంస్థ ఈ స్థాయికి చేరింది. తనతో కలిసి వర్క్ చేసే వారిని ఆయన జాగ్రత్తగా చూసుకుంటారు. అందరితో కలివిడిగా ఉంటారు. 'సలార్'తో మా ప్రయాణం మొదలైంది. మేమంతా ఒక కుటుంబంలా మారాం. ఆయన నాకొక కుటుంబ సభ్యుడితో సమానం. నా మాదిరిగానే బయట వారితో ఎక్కువగా కలవరు. 'కేజీయఫ్' షూట్‌లో చోటు చేసుకున్న ఒక సంఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది. ఆ సినిమా కోసం ఒక భారీ సెట్ వేయగా అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగింది. బడ్జెట్ విషయంలో టీమ్ అందరూ ఎంతో కంగారుపడ్డారు. 'కంగారు పడొద్దు. డబ్బు విషయంలో ఏమాత్రం ఆలోచించవద్దు. అనుకున్న విధంగా సినిమా చేయండి' అని విజయ్ ధైర్యం చెప్పారు. సినిమా మేకింగ్‌కు వచ్చే సరికి క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడరు. ఆ విషయం నాకెంతో నచ్చింది. అందుకే ఆయనతో వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నా'' అని ప్రభాస్ తెలిపారు.

విభిన్నమైన కథలతో ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనే లక్ష్యంతో విజయ్ కిరంగదూర్ 'హోంబలే ఫిల్మ్స్' నిర్మాణ సంస్థను స్థాపించారు. పునీత్ రాజ్‌కుమార్ హీరోగా నటించిన 'నిన్నిందలే'తో నిర్మాణ రంగంలో ఈ సంస్థ ప్రయాణం మొదలైంది. 2018లో విడుదలైన 'కేజీయఫ్' ఈ సంస్థకు గుర్తింపు తెచ్చిపెట్టింది. దీని తర్వాత 'కాంతార', 'సలార్ సీజ్ ఫైర్' వంటి చిత్రాలు ఈ బ్యానర్‌లో నిర్మితమై ఘన విజయాన్ని అందుకున్నాయి. 2023లో వచ్చిన 'సలార్' కోసం ప్రభాస్ వర్క్ చేశారు. దీనికి కొనసాగింపుగా 'సలార్ 2' రానుంది.

ప్రభాస్‌తో చేయనున్న మూడు ప్రాజెక్ట్‌లను ఉద్దేశించి గతేడాది చివర్లో ఈ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ''భారతీయ సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసేలా మూడు చిత్రాల భాగస్వామ్యంలో ప్రభాస్‌తో కలిసి వర్క్ చేయడం ఆనందంగా ఉంది. ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమాటిక్ అనుభూతిని సృష్టించాలనే మా నిబద్ధతకు సంబంధించిన ప్రకటన ఇది. వేదిక సిద్ధమైంది. ముందుకుసాగే మార్గం అపరిమితంగా ఉంటుంది. #Salaar2 తో ఈ ప్రయాణం ప్రారంభమవుతుంది'' అని తెలిపింది. 2026, 2027, 2028ల్లో ఈ చిత్రాల నిర్మాణం ఉండనున్నట్లు చెప్పింది. 'సలార్ 2' మినహాయించి మిగిలిన ప్రాజెక్టులు ఏమిటనే విషయాన్ని నిర్మాణ సంస్థ తెలియజేయలేదు.



# రష్మిక 'గర్ల్‌ఫ్రెండ్' నుంచి తొలి పాట రిలీజ్

సాధారణంగా డ్యాన్స్ అనగానే గంతులు వేయడం లాంటి స్టెప్స్ చాలా వరకు ఉంటాయి. కానీ రష్మిక మాత్రం కాస్త డిఫరెంట్ సాంగ్‌లో కనిపించింది. డ్యాన్స్ కూడా అందుకు తగ్గట్లే ఉంది. ఈమె ప్రధాన పాత్రలో నటించిన 'ద గర్ల్ ఫ్రెండ్' మూవీ త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తొలి పాటని రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'నదివే' అంటూ సాగిన ఈ పాట.. ప్రేమ సాహిత్యం తరహాలో వెరైటీగా ఉంది.

రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక లీడ్ రోల్ కాగా, 'దసరా' ఫేమ్ దీక్షిత్ శెట్టి ఈమె సరసన నటిస్తున్నాడు. యానిమల్, పుష్ప 2, ఛావా తదితర సినిమాలతో పాన్ ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న రష్మిక చేసిన లేడీ ఓరియెంటెడ్ మూవీ ఇది. అల్లు అరవింద్ నిర్మించారు. తాజాగా రిలీజ్ చేసిన పాట చూడటానికి వినటానికి బాగానే ఉంది. మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది.

# విశాల్ విన్నపం



సినిమా రివ్యూలు..

సినిమా రివ్యూలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు నటుడు విశాల్ . సినిమాని బతికించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏదైనా సినిమా విడుదలైనప్పుడు వెంటనే పబ్లిక్ రియాక్షన్స్ తీసుకోవడం సరికాదన్నారు. ఆ పద్ధతిని మానుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన 'రెడ్ ఫ్లవర్' మూవీ ఈవెంట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.

"నడిగర్ సంఘం తరపున మీడియా, ఎగ్జిబిటర్ల అసోసియేషన్‌కు నాదొక విన్నపం. ప్రతి శుక్రవారం ఎన్నో సినిమాలు మార్కెట్‌లో విడుదలవుతుంటాయి. ఏదైనా సినిమా రిలీజైన వెంటనే యూట్యూబర్స్ థియేటర్ల వద్దకు చేరుకుని పబ్లిక్ రియాక్షన్స్ తీసుకుంటారు. ఇలా చేయడం వల్ల ఒక సినిమాకు రావాల్సిన ఆదరణ రావడం లేదు. అలా కాకుండా ఏదైనా సినిమా విడుదలైన సమయంలో.. సుమారు మూడు రోజుల పాటు థియేటర్ల ఆవరణలో పబ్లిక్ నుంచి అభిప్రాయం తీసుకోవడానికి యూట్యూబర్‌స్‌కు వెసులుబాటు కల్పించకూడదు. కనీసం 12 షోలు పూర్తయ్యే వరకూ ఇలాంటి నియమాన్ని పాటించాలి. సినిమా బతికేందుకు దోహదపడాలి" అని విశాల్ అన్నారు.

అనంతరం విశాల్.. తన పెళ్లి గురించి మాట్లాడారు. మరో రెండు నెలల్లో తప్పకుండా గుడ్ న్యూస్ చెబుతానన్నారు. "నడిగర్ సంఘం బిల్డింగ్ పూర్తి చేసిన తర్వాత పెళ్లి చేసుకోవాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. సుమారు 9 సంవత్సరాలుగా శ్రమిస్తున్నా. బిల్డింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. రెండు నెలల్లో పనులు పూర్తి అవుతాయి. నా పుట్టినరోజు నాడు గుడ్ న్యూస్ చెబుతా. త్వరలోనే పెళ్లి కూడా చేసుకుంటా" అని అన్నారు. నటి సాయి ధన్సికతో విశాల్ ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. ఆగస్టు నెలలో తమ పెళ్లి ఉంటుందని ఇటీవల ఓ సినిమా ప్రమోషన్‌లో వీరిద్దరూ అధికారికంగా ప్రకటించారు.



# 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: త్రిప్తి డిమ్రి

**ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి త్రిప్తి డిమ్రి . ఆమె నటించిన 'ధడక్ 2' ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన అప్‌కమింగ్ చిత్రాల గురించి పంచుకున్నారు. సందీప్ వంగా దర్శకత్వంలో తాను నటించిన 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.**

''విభిన్నమైన కథల్లో నటించినప్పుడే నటిగా ఎదుగుదల ఉంటుంది. ఇండస్ట్రీలోని టాలెంటెడ్ డైరెక్టర్ల సినిమాల్లో నటించే అవకాశం రావడం గొప్ప బహుమతి. వేర్వేరు వ్యక్తులతో పనిచేయడం మంచి అనుభవం. వారి నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అవి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడతాయి. నేను విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాను. ఈ ఏడాదిలోనే అది విడుదల కానుంది. దానితో పాటు 'స్పిరిట్'లో నటిస్తున్నా. దీన్ని సందీప్ వంగా గొప్పగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కోసం ఉత్సాహంగా ఉన్నాను. 'స్పిరిట్' ఓ అందమైన చిత్రం'' అని త్రిప్తి తెలిపారు.

**జాన్వీ, దీపికా బదులుగా త్రిప్తి!**

జాన్వీ కపూర్ తొలి సినిమా 'ధడక్'. విజయవంతమైన ఈ రొమాంటిక్ ఫిల్మ్‌కు సీక్వెల్‌గా 'ధడక్ 2' రూపొందింది. అయితే ఈ సీక్వెల్‌లోనూ జాన్వీ నటిస్తారని అనుకున్నారు. అయితే ఆమెకు బదులుగా త్రిప్తిని తీసుకున్నారు దర్శకుడు. షాజియా ఇక్బాల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధడక్'లో సిద్ధాంత్ చతుర్వేది సరసన త్రిప్తి కనిపించనున్నారు. ఇక ప్రభాస్ హీరోగా రానున్న 'స్పిరిట్' సినిమా కోసం సందీప్ వంగా మొదట దీపికా పదుకొణెను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. తర్వాత కొన్ని రోజులకు ఈ ప్రాజెక్ట్‌లో త్రిప్తిని తీసుకుంటున్నట్లు టీమ్ ప్రకటించడం గమనార్హం.

# రజనీకాంత్‌ను కలిసిన కమల్‌హాసన్..

## స్నేహితుడితో ఆనందం పంచుకున్నానంటూ పోస్ట్



**చెన్నై: నటుడు, మక్కళ్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసన్ మరికొన్ని రోజుల్లో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆయన తన మిత్రుడు, నటుడు రజనీకాంత్ ను కలిశారు. రాజ్యసభలోకి అడుగుపెట్టనుండటంపై తన ఆనందాన్ని స్నేహితుడితో పంచుకున్నారు. ఈమేరకు రజనీకాంత్‌తో కలిసి దిగిన పలు ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "నూతన ప్రయాణాన్ని ప్రారంభించే ముందు నా ఆనందాన్ని నాకెంతో ఇష్టమైన స్నేహితుడితో పంచుకున్నా. ఈ క్షణం నాకెంతో సంతోషంగా ఉంది" అని రాసుకొచ్చారు.**

కమల్ 2018లో ఎంఎన్‌ఎం పార్టీని స్థాపించారు. విపక్ష ఇండియా కూటమిలో ఇది భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించింది. ఇందుకుగాను చేసుకున్న ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్‌ఎం ప్రచారం చేసింది. దీంతో 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం పార్టీకి ఓ రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ క్రమంలోనే కమల్ తమిళనాడు నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జులై 25న రాజ్యసభ సభ్యుడిగా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## తప్పేం లేదు.. కోహ్లీ టెస్టుల నుంచి

# రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలి

**భారత మాజీ క్రికెటర్**




విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గి తిరిగి టెస్ట్ క్రికెట్ ఆడాలని భారత మాజీ ఆల్‌రౌండర్, 1983 ప్రపంచ కప్ హీరో మదన్ లాల్ విజ్ఞప్తి చేశారు. ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అతను తీసుకున్న నిర్ణయం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 12తో వెనుకబడి ఉంది. సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకపోవడం భారత్‌కు సవాలుగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మదన్‌లాల్ తాజాగా ఓ షోలో పాల్గొనగా కోహ్లీ రిటైర్మెంట్ విషయం ప్రస్తావనకు వచ్చింది. 'భారత క్రికెట్ పట్ల విరాట్ కోహ్లీకి ఉన్న మక్కువ అసమానమైనది. అతను మళ్లీ టెస్టు క్రికెట్ ఆడాలనేది నా కోరిక. రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గడంలో తప్పు లేదు. ఈ సిరీస్‌లో కాకపోయినా తదుపరి సిరీస్‌లో కోహ్లీ తిరిగి రావాలి. కోహ్లీ పునరాగమనం టీమ్ఇండియాకు పెద్ద బూస్ట్‌ను ఇస్తుంది. అతని ఎనర్జీ, అనుభవం, ప్రభావం అమూల్యమైనవి. ఈ లక్షణాలు యువ ఆటగాళ్లకు స్ఫూర్తినిస్తాయి. ఒత్తిడిలో జట్టు స్థిరంగా ఉండటానికి సహాయపడతాయి' అని మదన్‌లాల్ అభిప్రాయపడ్డారు.



## టఫ్ ఫైట్‌లో ఇంగ్లండ్ చేతిలో

# భారత్ ఓటమి

**అమ్‌స్టెల్వీన్ (నెదర్లాండ్స్):** యూరప్ పర్యటనలో భారత్ 'ఎ' పురుషుల హాకీ జట్టుకు వరుసగా రెండో పరాజయం ఎదురైంది. మంగళవారం ఇంగ్లండ్‌తో జరిగిన హోరాహోరీ పోరులో భారత 'ఎ' జట్టు 2-3 గోల్స్ తేడాతో ఓడింది. మన జట్టు తరఫున మణీందర్ సింగ్, ఉత్తమ్ సింగ్ చెరో గోల్ చేశారు. ఈ టూర్‌లో భాగంగా తొలి మూడు మ్యాచ్‌ల్లో గెలిచి 'హ్యాట్రిక్' నమోదు చేసుకున్న భారత్... ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది.

'ప్రతి మ్యాచ్ నుంచి పాఠాలు నేర్చుకుంటున్నాం. గత రెండు మ్యాచ్‌ల్లో పోరాడినా ఫలితం దక్కలేదు. మెరుగైన ప్రత్యర్థులతో మరో మూడు మ్యాచ్‌లు ఆడనున్నాం. వాటిలో మెరుగైన ప్రదర్శన కనబరిచేందుకు ప్రయత్నిస్తాం' అని కోచ్ శివేంద్ర సింగ్ అన్నాడు. తదుపరి మ్యాచ్‌లో బెల్జియంతో భారత జట్టు ఆడుతుంది.



## బిగ్ ట్విస్ట్: అన్న కెప్టెన్సీలో

## సంజూ శాంసన్ అరంగేట్రం?

కేరళ క్రికెట్ లీగ్ (KCL) 2025 సీజన్‌లో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఆడనున్న సంగతి తెలిసిందే. గత నెలలో జరిగిన వేలంలో శాంసన్‌ను కొచ్చి బ్లూ టైగర్స్ రూ. 26.80 లక్షల భారీ ధరకు కొనుగోలు చేసింది. దీంతో కొచ్చి బ్లూ టైగర్స్ కెప్టెన్‌గా సంజూ ఎంపిక అవుతాడని అంతా భావించారు.

కానీ ఆఖరి నిమిషంలో కొచ్చి ఫ్రాంచైజీ అందరికి షాకిచ్చింది. సంజూను కాదని అతడి అన్నయ్య సాలీ శాంసన్‌ను తమ జట్టు కెప్టెన్‌గా కొచ్చి బ్లూ టైగర్స్ ఫ్రాంచైజీ నియమించింది. తన అన్నయ్యకు డిప్యూటీగా శాంసన్ వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా కొచ్చి ఫ్రాంచైజీ వెల్లడించింది.

కాగా కేసీఎల్ వేలంలో సాలీ శాంసన్‌ను రూ.75,000 వేలలకు కొచ్చి కొనుగోలు చేసింది. 34 ఏళ్ల సాలీ శాంసన్ తన కెరీర్ ఆరంభం నుంచి గాయాలతో సతమతమవుతూ వస్తున్నాడు. గత నాలుగేళ్లగా అతడు కేరళ జట్టుకు దూరంగా ఉన్నాడు. కానీ క్లబ్ క్రికెట్‌లో మాత్రం ఆడుతూ వస్తున్నాడు.

కేరళ తరపున ఇప్పటివరకు 6 లిస్టఎ మ్యాచ్‌లు ఆడిన అతడు కేవలం 38 పరుగులు మాత్రమే చేశాడు. అతడికి బ్యాట్‌తో పాటు బంతితో కూడా రాణించే సత్తా ఉంది. క్లబ్ క్రికెట్‌లో శాంసన్ కెప్టెన్సీ అనుభవం ఉంది. ఈ క్రమంలోనే అతడి కెప్టెన్సీ స్కిల్స్‌పై నమ్మకంతో కొచ్చి తమ జట్టు పగ్గాలను అప్పగించింది.

ఇక కేసీఎల్ తొట్టతొలి సీజన్(2024)లో కొచ్చి బ్లూ టైగర్స్ తీవ్ర నిరాశపరిచింది. వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో బ్లూ టైగర్స్ నిలిచింది. ఇప్పుడు సంజూ శాంసన్ రాకతో ఎలాగైనా ఈ ఏడాది ఛాంపియన్‌గా నిలవాలని కొచ్చి బ్లూ టైగర్స్ ఉవ్విళ్లూరుతోంది.

కాగా కేరళ క్రికెట్ లీగ్‌లో సంజూ ఆడడం ఇదే తొలిసారి. అన్నయ్య కెప్టెన్సీలో శాంసన్ అరంగేట్రం చేయనున్నాడు. ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ శాంసన్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సీజన్‌కు ముందు సీఎస్‌కేకు ట్రేడ్ అవ్వనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.






## చివరలో సిరాజ్ 3 సిక్స్ లు కొట్టాల్సింది..

# టీమిండియా ప్లేయర్ సంచలనం !

లార్డ్స్ వేదికగా టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ రెండు రోజుల కిందట మూడో టెస్ట్ మ్యాచ్ ముగిసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో కేవలం 22 పరుగుల తేడాతో టీమిండియా ఓడిపోయింది. చివరి వరకు రవీంద్ర జడేజా అలాగే మహమ్మద్ సిరాజ్ ఇద్దరు పోరాడారు.

కానీ చివరలో... మహమ్మద్ సిరాజ్ వికెట్ పడిపోవడంతో మ్యాచ్ ఓడిపోయింది టీమిండియా. అయితే ఈ ఎపిసోడ్ పై తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ .. కీలక వ్యాఖ్యలు చేశారు.

సిరాజ్ మూడు సిక్సులు కొట్టి గెలిపిస్తాడని నమ్మకాన్ని తన తండ్రి... లార్డ్స్ టెస్ట్ సందర్భంగా పేర్కొన్నట్లు అశ్విన్ తాజాగా వెల్లడించారు. కానీ దురదృష్టవశాత్తు సిరాజ్ అవుట్ అయ్యాడని వెల్లడించారు. బెన్ స్టోక్స్ కూడా అద్భుతమైన బంతులు వేశాడని అశ్విని ఈ సందర్భంగా అశ్విన్ తెలిపారు. ఒక స్పెల్ లో 9.2 ఓవర్లు వేశాడని గుర్తు చేశారు. మరో దాంట్లో 10 ఓవర్లు వేశాడని కొనియాడారు. అలా దాదాపు 135 నుంచి 140 స్పీడ్ తో బంతులు సంధించాడని కొనియాడారు. అతని పోరాటం వల్ల ఇంగ్లాండ్ గెలిచిందని వెల్లడించారు.

# సింధు పేలవ ఫామ్..

## మరో టోర్నీలో తొలి రౌండ్‌లోనే ఔట్



భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. జపాన్ ఓపెన్ టోర్నీలో ఆమె తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టింది. బుధవారం జరిగిన ఉమెన్స్ సింగిల్స్ మ్యాచ్‌లో సింధు 15 21, 1421 తేడాతో సౌత్ కొరియాకు చెందిన సిమ్ యు జెన్ చేతిలో పరాజయం పాలైంది. రెండు గేముల్లోనూ సిమ్ ఆధిపత్యమే కొనసాగింది. అయితే, సింధుకు పలు అవకాశాలు వచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయింది. తొలి గేములో ముందుగా 39తో వెనుకబడిన సింధు ఆ తర్వాత 1213తో పోటీలోకి వచ్చింది. కానీ, అదే పోరాటాన్ని కొనసాగించడంలో విఫలమైంది. ఇక, రెండో గేములో 77, 1111తో ప్రత్యర్థికి పోటీనిచ్చినా ఆ తర్వాత తేలిపోయింది. సిమ్‌తో సింధు మొత్తం నాలుగు మ్యాచ్‌లు ఆడగా ఓడటం ఇదే తొలిసారి. ఈ ఏడాది జనవరిలో ఇండియన్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరుకోవడమే సింధు అత్యుత్తమ ప్రదర్శన కావడం గమనార్హం. మరో నాలుగు టోర్నీల్లో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. యువ క్రీడాకారిణి అనుపమ ఉపాధ్యాయ తొలి రౌండ్‌లో 2115, 1821, 2118 తేడాతో మరో భారత షట్లర్ రక్షిత శ్రీపై నెగ్గి రెండో రౌండ్‌కు చేరుకుంది.

**లక్ష్యసేన్, సాత్విక్ జోడీ శుభారంభం**

**మెన్స్ సింగిల్స్‌లో స్టార్ ప్లేయర్ లక్ష్యసేన్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్‌లో చైనా షట్లర్ వాంగ్ జెంగ్ జింగ్‌ను 11-21, 18-21తో చిత్తు చేశాడు. రెండో రౌండ్‌లో లక్ష్యసేన్ జపాన్ ప్లేయర్ కొడై నారోకాతో తలపడనున్నాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జోడీ కూడా రెండో రౌండ్‌లో అడుగుపెట్టింది. తొలి రౌండ్‌లో సాత్విక్ జంట 21-18, 21-10 తేడాతో సౌత్ కొరియాకు చెందిన కాంగ్ మింగ్ హ్యుక్-కి డాంగ్ జు ద్వయంపై గెలిచింది.**



## భారత్ గెలవాల్సింది

**ముంబయి:** మూడో టెస్టులో టీమ్ఇండియా గెలవాల్సిందని మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. టాప్‌ఆర్డర్ మెరుగైన ప్రదర్శన చేసి ఉంటే సిరీస్‌లో భారత్ ఆధిక్యంలో ఉండేదని అన్నాడు. ''ఈ సిరీస్‌లో భారత జట్టు బ్యాటింగ్ కాస్త నిరాశ కలిగించింది. లార్డ్స్‌లో ఆ జట్టు లక్ష్యాన్ని ఛేదించాల్సింది. జడేజా పోరాటం చూశాం. జట్టులో ప్రతిభావంతులైన బ్యాటర్లు ఉన్నారు. సిరీస్‌లో 21 ఆధిక్యం సంపాదించే అవకాశం చేజారినందుకు టీమ్ఇండియా నా కన్నా ఎక్కువే నిరాశ చెంది ఉంటుంది'' అని గంగూలీ చెప్పాడు. ''బ్యాటింగ్ బలంగా ఉన్నప్పటికీ 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోవడం భారత్‌కు నిరాశ కలిగించి ఉంటుంది. టాప్ ఆర్డర్ కాస్త పోరాడి ఉంటే భారత్ గెలిచేది'' అని అన్నాడు.

## రాణించిన ఇంగ్లండ్ బ్యాటర్లు..

## టీమిండియా టార్గెట్ ఎంతంటే?

**సౌతాంప్టన్ వేదికగా భారత మహిళలతో జరుగుతున్న తొలి వన్డేలో ఇంగ్లండ్ బ్యాటర్లు రాణించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ అమ్మాయిల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. ఇంగ్లండ్‌కు ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది.**

ఓపెనర్లు టామీ బ్యూమాంట్ (5), అమీ జోన్స్(1)ను బారత పేసర్ క్రాంతి గౌడ్ పెవిలియన్ పంపింది. ఈ క్రమంలో కెప్టెన్ స్కివర్ బ్రంట్(41), లాంబ్(39) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ ఔటయ్యాక సోఫీ డంక్లీ(83), ఆలిస్ డేవిడ్సన్ రిచర్డ్స్(53) జట్టు స్కోర్ బోర్డును నడిపించారు.



**తుది జట్లు**

**ఇంగ్లండ్:** టామీ బ్యూమాంట్, అమీ జోన్స్ (వికెట్ కీపర్), ఎమ్మా లాంబ్, నాట్ స్కైవర్-బ్రంట్ (కెప్టెన్), సోఫియా డంక్లీ, ఆలిస్ డేవిడ్సన్ రిచర్డ్స్ , షార్లెట్ డీన్, సోఫీ ఎక్లెస్టోన్, కేట్ క్రాస్, లారెన్ ఫైలర్, లారెన్ బెల్

**భారత్:** ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమంజోత్ కౌర్, స్నేహ రాణా, శ్రీ చరణి, క్రాంతి గౌడ్

వీరిద్దరూ ఐదో వికెట్‌కు 106 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా తలా రెండు వికెట్లు పడగొట్టగా.. చరణి, అమన్‌జ్యోత్ కౌర్ తలా వికెట్ సాధించారు. స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయింది.